క్లుప్తంగా

పాఠశాల తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న డీఈవో జనార్దన్‌రావు

గన్నేరువరం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల గదులు, మధ్యాహ్న భోజన పథకం, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రికార్డులను పరిశీలించారు. ఇంగ్లిష్ చేతిరాతను మెరుగుపరచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు సైతం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం పుస్తకాలు, యూనిఫామ్స్ పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఎం రామయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జ్ఞాన కేంద్రం ప్రారంభం



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సాంబశివరావు

హుజూరాబాద్: ప్రపంచ మానవవాద దినోత్సవం మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఈటల రాజేందర్ కాంప్లెక్స్‌లో జ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయగా మానవ వికాస వేదిక కేంద్ర కమిటీ అధ్యక్షుడు బి. సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వేచ్ఛాలోచన మాస పత్రిక సంపాదకుడు హన్మంతరావు అతిథిగా హాజరై మాట్లాడారు. అభ్యుదయ సంఘాలకు ఇది నిరంతర వేదిక కావాలన్నారు. సమావేశంలో మానవ వికాస వేదిక కేంద్ర కమిటీ కార్యదర్శి రొంటాల బుచ్చయ్య, కోశాధికారి నాగేశ్వర్‌రావు, కళా మండలి అధ్యక్షుడు దాసరి రామస్వామి, మానవ వికాస వేదిక సంఘం బాధ్యులు జూల మోహన్, కోలేటి వెంకటేశ్, పొనగంటి రాజనర్సు, రమేశ్, మల్లేశ్, దయాకర్ తదితరులు ఉన్నారు.

నిమిషమైనా ఆగేది లేదు!

శంకరపట్నం: టైమ్ గడవకముందే శుక్రవారం కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది సాయంత్రం నాలుగు కాగానే వెళ్లిపోయారు. కేశవపట్నంకు చెందిన ఓ వ్యక్తికి ప్రమాదంలో గాయాలు కాగా పీహెచ్‌సీకి కుటుంబసభ్యులతో వెళ్లాడు. సాయంత్రం నాలుగు గంటలు దాటడంతో సిబ్బంది వెళ్లిపోయారు. ఆస్పత్రి నైట్‌వాచ్‌మెన్ భార్య బయట ఉండడంతో ఆస్పత్రిలోకి వెళ్లిన బాధితులు ఖాళీకుర్చీలను వీడియోతీసి జిల్లా వైద్యాధికారికి పంపించినట్లు ప్రచారం జరుగుతోంది. సమయం ముగిశాక పది నిమిషాలు కూడా ఉండటం లేదని ఆరోపణలు ఉన్నాయి.

ఎటూ తేలని వివాదం



దారికి ఇరువైపులా అడ్డుగా మొద్దులు, కొమ్మలు, ముళ్ల కంపలు

- మా భూమిలో నుంచి దారి ఉందంటూ ఒకరు..
- మీరెలా వెళ్తారంటూ మరో వ్యక్తి
- తోవకు అడ్డుగా ముళ్లకంపలు, చెట్ల మొద్దులు
- నిలిచిన రాకపోకలు
- సమస్య పరిష్కరించాలని కోరుతున్న గ్రామస్తులు
- గట్టుదుద్దెనపలిల్లో ముదురుతున్న పంచాయితీ

మానకొండూర్: గ్రామ పంచాయతీ పక్కన ఉన్న దారి మా పట్టా భూమిలో ఉందని, ఎవరూ నడవకూడదని మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామానికి చెందిన కొందరు తోవకు అడ్డుగా చెట్ల మొద్దులు కొమ్మలు అడ్డుగావేశారు. ఎప్పటి నుంచో ఇదే దారి గుండా వెళ్తున్నాం.. మీరు ఇటువైపు ఎలా వెళ్తారో చూస్తానంటూ దారి పక్కన వెంట నివాసం ఉన్న మరో వ్యక్తి మరో చోట ముళ్ల కంప అడ్డుగా వేయడంతో రెండు వైపుల దారిమూత పడింది. ఎస్సీకాలనీకి వెళ్లే ప్రజలు, బడికి వెళ్లేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. రోజురోజుకు దారి వివాదం ముదురుతోంది. గతంలో రెవెన్యూ, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇకనైనా అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. జీపీ కార్యాలయం నుంచి ఎస్సీకాలనీ, స్కూల్‌కు వెళ్లే దారి తమ పట్టా భూమిలో ఉందంటూ, గ్రామ పంచాయతీ కార్యాలయం సైతం మా పట్టా భూమిలోకే వస్తుందంటూ గ్రామంలోని కొందరూ దారి బంద్ చేశారు. మరికొందరు దారి మా పట్టా భూమిలో ఉందని, పహాణీలో పేరు కూడా వస్తుందని, దారి మాకే చెందుతుందని గతంలో పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇరువురి మధ్య దారి వివాదం చాలా రోజులుగా ముదురుతూనే ఉంది. అంతే కాకుండా రోడ్డుకు అడ్డుగా గోడ నిర్మించేందుకు ఇటుక తెచ్చారని ఫిబ్రవరిలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాజాగా వారం రోజుల క్రితం ఇరువురు దారికి అటు ఇటు మొద్దులు, కొమ్మలు, ముళ్ల కంపలు వేశారు. వివాదం ఎమ్మెల్యే దృష్టికి వెళ్లినట్లు సమాచారం. దారి పట్టాదారులకు చెందుతుందా లేక పట్టాదారులు గ్రామానికి రాసిచ్చారా అనేది అధికారులు తేల్చాల్సి ఉంది. దానికంటే ముందు రాకపోకలు సాగించేలా చూడాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

విచారణ చేపడతాం

గట్టుదుద్దెనపల్లిలో దారికి అడ్డుగా చెట్ల కొమ్మలు, ముళ్ల కంపలు వేశారని మా దృష్టికి వచ్చింది. పూర్తిస్థాయి విచారణ చేపట్టి సమస్య పరిష్కరించి రాకపోలకు ఇబ్బంది లేకుండా చూస్తాం.

– రాజు, తహసీల్దార్

పోచమ్మ బోనాలు, ఎల్లమ్మ జాతర



లంబాడిపల్లిలో నెత్తిన పోచమ్మ బోనాలతో తరలివెళ్తున్న మహిళలు

చిగురుమామిడి: మండలంలోని లంబాడిపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి మహిళలు నెత్తిన బోనాలతో డప్పుచప్పుళ్లు, బైండ్ల కళాకారులు నృత్యాల మధ్య ఊరేగింపుగా ఆలయానికి తరలివెళ్లారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సంఘం అధ్యక్షుడు సంపత్, ఉపాధ్యక్షుడు ఎల్లయ్య, ప్రధానకార్యదర్శి ఓదేలు, సహాయకార్యదర్శి రాజేందర్, కార్యవర్గ సభ్యులు పర్శరాములు, శ్రీనివాస్, రాజు, బాలయ్య, వెంకయ్య, కనుకయ్య, మల్లయ్య పలువురు పాల్గొన్నారు.

గాగిరెడ్డిపల్లిలో ఎల్లమ్మ బోనాల జాతర

మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం గౌడ కులస్తులు రేణుకా ఎల్లమ్మతల్లి బోనాల జాతర నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనాలతో ఆలయానికి ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. పిల్లా పాపలు, పాడిపంటలను సల్లంగా చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు మేర్గు వెంకటేశం, మైలారం శ్రీనివాస్, సాంబయ్య, బత్తిని రాజు, నర్సయ్య, అనిల్‌గౌడ్ పలువురు పాల్గొన్నారు. ఎస్సీలు ఎల్లమ్మ తల్లి బోనాల జాతర నిర్వహించారు.



గాగిరెడ్డిపల్లిలో నెత్తిన రేణుకా ఎల్లమ్మ బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు నివాళి



హుజూరాబాద్‌లో జయశంకర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

హుజూరాబాద్: పట్టణ స్వర్ణకార సంఘం, బులియన్ మర్చంట్, విశ్వబ్రాహ్మణ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రాష్ట్ర సాధన కోసం ప్రతిక్షణం పరితపించిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు తొవిటి సదానందచారి, కాసుల కిరణ్ కుమార్, కొండపాక నరసింహాచారి, గుగ్గిళ్ల రాజు, మునిగంటి నాగరాజు, పొన్నోజు సుధాకర్, కందుకూరి విశ్వప్రసాద్, రత్నాచారి, శ్రీరామోజు సత్యనారాయణ, విజయగిరి శ్రీనివాస్, బెజ్జంకి రవీందర్ పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్‌సార్ వర్ధంతి సందర్భంగా విశ్వబ్రాహ్మణులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళిఅర్పించారు.ఈకార్యక్రమంలో సదానందం,రమేశ్,రాజమౌళి, సమ్మయ్య, శ్రీనివాస్,క్రిష్ణ,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలను అందుకున్న ట్రైనింగ్ అంగన్‌వాడీ టీచర్లతో అధికారులు

ముగిసిన శిక్షణ

హుజూరాబాద్: పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫౌండేషనల్ స్టేజ్‌పై 38 మంది అంగన్‌వాడీ టీచర్లకు మూడు రోజుల పాటు ఇచ్చిన శిక్షణ శుక్రవారంతో ముగిసింది. ఈసందర్భంగా ప్రాజెక్ట్ సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షకులు సీడీపీవో భాగ్యలక్ష్మి, సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్ ఉషారాణి శిక్షణ ఇచ్చారు. అంగన్‌వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య కరదీపిక, పూర్వ ప్రాథమిక వాచకం-1 రెండు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు తిరుమల, పద్మ, శిరీష, శశికిరణ్మయి, పోషణ్ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్, బ్లాక్ కోఆర్డినేటర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నేడు నీటి సరఫరా నిలిపివేత



జమ్మికుంట: మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్ మరమ్మతుల కారణంగా శనివారం హుస్నాబాద్, హుజూరాబాద్ నియోజకవర్గాల్లోని గ్రామాలకు నీటి సరఫరా నిలిపి వేస్తున్నట్లు హుజూరాబాద్ మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జె. రామ్‌కుమార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని హుజూరాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, హన్మకొండ జిల్లాలోని కమలాపూర్, ఎల్కతుర్తి మండలాల్లోని గ్రామాలకు నీటి సరఫరా ఉండదని ప్రజలు సహకరించాలని కోరారు.

నియామకం

 

కయ్యం సంపత్‌కుమార్   దొగ్గలి వెంకటేశ్

గన్నేరువరం: బ్రిడ్జి సాధన కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఖాసీంపేట గ్రామానికి చెందిన కయ్యం సంపత్‌కుమార్, ఉపాధ్యక్షుడుగా గన్నేరువరంకు చెందిన దొగ్గలి వెంకటేశ్, కార్యదర్శిగా మాదాపూర్ గ్రామానికి చెందిన సంపతి మహేందర్ నియామకమయ్యారు. ఈ మేరకు శుక్రవారం బ్రిడ్జి సాధన కమిటీ చైర్మన్ సంపతి ఉదయ్‌కుమార్ మండలకేంద్రంలో నియామక పత్రాలు అందజేశారు. నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన చైర్మన్‌కు నియామకమైనవారు కృతజ్ఞతలు తెలిపారు. మండలం నుంచి కరీంనగర్‌కు వెళ్లడానికి బ్రిడ్జి నిర్మాణానికి అందరి సహకారం అవసరమని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈవిషయమై శనివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కమిటీ సభ్యులు, మండల వాసులతో కలుస్తామని చైర్మన్ సంపతి ఉదయ్‌కుమార్ తెలిపారు.

అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పించిన 'బండి'



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

హుజూరాబాద్: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి మొదటిసారి హుజూరాబాద్‌కు వచ్చిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కి బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద గజమాలతో సత్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి బండి సంజయ్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం సంబరాలో మునిగితేలుండగా తేలగా జేబు దొంగలు చేతివాటం ప్రదర్శించారు. జేబుల్లో డబ్బు దొంగిలించారని ఫిర్యాదు చేయడానికి హుజూరాబాద్ పోలీసు స్టేషన్‌కు వెళ్లగా సీసీ కెమెరాలు పని చేయడం లేదని సమాధానం చెప్పారు. సుమారు లక్షకు పైగా కాజేసినట్లు ప్రచారం. సీసీ కెమెరాలు పనిచేయవని తెలుసుకున్న వారే దొంగతనాలకు పాల్పడొచ్చని పలువురు భావిస్తున్నారు.

మానకొండూర్: శంకరపట్నం, హుజురాబాద్‌లోని పలు ఆలయాల సందర్శనకు వెళ్తున్న బండి సంజయ్‌కి మానకొండూర్, గట్టుదుద్దెనపల్లి గ్రామాల్లో నాయకులు ఘన స్వాగతం పలికారు. గజమాలలు, పూలబొకే, శాలువాలతో సన్మానించారు. గట్టుదుద్దెనపల్లి శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

శంకరపట్నం: మండలంలోని తాడికల్‌లో బండి సంజయ్ సహకార సంఘం భవనాన్ని ప్రారంభించారు. అనంతరం సంఘం అధ్యక్షుడు సంజయ్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం మత్స్యగిరీంద్రస్వామి ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేకపూజలు నిర్వహించిన ఆశీర్వచనం అందించారు.

రోడ్డు మంజూరు చేయాలని వినతి

ఇల్లందకుంట: మండలంలోని టేకుర్తి గ్రామం నుంచి ఇల్లందకుంట,రాచపల్లి,బూజునూరు గ్రామాలకు నూతన రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాదాసు మొగిలి శుక్రవారం బండి సంజయ్‌కుమార్‌కు ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణంలో వినతిపత్రం అందజేశారు.

అన్ని రంగాల్లో తిమ్మాపూర్ భేష్..



ఇంకుడుగుంతలను పరిశీలిస్తున్న యూనిసెఫ్ ప్రతినిధులు

యూనిసెఫ్ ప్రతినిధుల ప్రశంసలు

తిమ్మాపూర్: తిమ్మాపూర్ మండల కేంద్రాన్ని తెలంగాణతోపాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన యూనిసెఫ్ ప్రతినిధులు(40 మంది) శుక్రవారం సందర్శించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సదుపాయాలు, ఇళ్లలో తడి, పొడి చెత్త వేరు చేయడం, పంచాయతీ ఆధ్వర్యంలో సేకరించడం, షెడ్డులో వేరు చేయడం, కంపోస్ట్ తయారీ, అమ్మకం గూర్చి తెలుసుకున్నారు. అలాగే నల్లా కనెక్షన్లు, ఇంకుడుగుంతలు, కిచెన్ గార్డెన్ లు, టాయిలెట్స్ పరిశీలించారు. స్కూల్స్, అంగన్‌వాడీ కేంద్రాలు, పీహెచ్‌సీని విజిట్ చేశారు. టాయిలెట్స్, హ్యాండ్‌వాష్ నిర్వహణ, గ్రామ పంచాయతీలో కంపోస్ట్ స్టాల్, స్టీల్ బ్యాంక్, శానిటరీ టూల్స్ స్టాల్, వాటర్ టెస్టింగ్, పారిశుద్ధ్య కార్మికుల సేఫ్టీ స్టాల్, అవార్డ్స్ స్టాళ్లను, పారిశుద్ధ్య కార్మికులకు ఇన్సూరెన్స్, పీపీఈ కిట్స్, హెల్త్ చెకప్స్ తదితర అంశాలను పరిశీలించారు. గ్రామపంచాయతీలో సమావేశం నిర్వహించి పనితీరును విశ్లేషించారు. తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ అన్ని అంశాల్లో బాగుందని ప్రశంసించారు. కార్యక్రమంలో యూనిసెఫ్ హెచ్‌ఎఫ్‌వో వెంకటేశ్, వాష్ కన్సల్ టెంట్ ప్రభాత్, ఇఫికర్ కన్సల్‌టెంట్ కాశీనాథ్, యూనిసెఫ్ ప్రతినిధులు, జిల్లా యూనిసెఫ్ కోఆర్డినేటర్ కిషన్ స్వామి, ఎస్‌బీఎం రమేశ్, వేణు, ఎంపీడీవో విజయ్‌కుమార్, ఎంపీవో కిరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి కె.మహేందర్‌రావు, జిల్లా యూనిసెఫ్, ఎస్‌బీఎం, ఐకేపీ, హెల్త్, ఐసీడీఎస్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కూలిన బస్టాండ్ గోడ



శంకరపట్నం: కేశవపట్నం బస్టాండ్ గోడ శుక్రవారం కూలింది. బస్టాండ్ పక్కన ఓ వ్యక్తి ఇంటి నిర్మాణానికి మట్టిని పోశాడు. ఇటీవల కురిసిన వర్షానికి మట్టి కారణంగా బస్టాండ్ గోడ కూలిడంతో పార్కింగ్‌లో పెట్టిన వాహనాలు ధ్వంసమయ్యాయి. సంఘటనా స్థలాన్ని ఆర్టీసీ అధికారులు పరిశీలించారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



మున్సిఫ్ మేజిస్ట్రేట్, న్యాయవాదుల యోగాసనాలు



తిమ్మాపూర్: యోగాసనాల్లో విద్యార్థులు



పోచంపల్లి మోడల్ స్కూల్‌లో...

హుజూరాబాద్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం, మానసిక వికాసం కలుగుతుందని హుజూరాబాద్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ పద్మసాయిశ్రీ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కోర్టు ఆవరణలో న్యాయవాదులు, కోర్టు సిబ్బందితో కలిసి యోగాసనాలు వేశారు. యోగా శిక్షణ గురువు వాసుదేవరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గొస్కుల శ్రీనివాస్, మట్టెల తిరుపతి, ఏజీపి శ్రీనివాసరెడ్డి, పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్: ప్రతిరోజు యోగా చేస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని కిట్స్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ అన్నారు. మండలంలోని సింగాపూర్ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో యోగా ఫర్ సేవ్ సెల్ఫ్ అండ్ సొసైటీ అనే అంశంతో వేడుకలు జరుపుకున్నారు. సంతోషంగా జీవించడానికి రోజూ యోగా చేయటం అలవాటు చేసుకోవాలన్నారు. యోగా చేయటం ద్వారా రోగాలు దరిచేరవని స్పష్టం చేశారు. విద్యతో పాటు సంపూర్ణ ఆరోగ్యం యోగా ద్వారా సాధ్యమవుతుందన్నారు. అనంతరం ఇండోర్ గేమ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో అధ్యాపకురాలు వాణిశ్రీ విద్యార్థులు, అధ్యాపకులకు యోగా శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఈఈఈ విభాగాధిపతి యోగేశ్, వండలిక్, సమన్వయకర్త భాస్కర ప్రకాష్, సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ బాలాజి బావరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తి, గాగిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు యోగాసనాలు వేశారు. బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు పైడిపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు చిగురుమామిడిలో యోగాసనాలు వేశారు. ప్రతి రోజు ఆసనాలు వేయడంవల్ల మనస్సు ఎంతో ఉల్లాసంగా ఉంటుందన్నారు. యోగాతో రోగాలను నయం చేసుకోవచ్చన్నారు.

తిమ్మాపూర్: విద్యార్థులు రోజూ యోగా చేయడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని మండలంలోని జ్యోతిష్మతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్(అటానమస్) కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు అన్నారు. మానసిక ఒత్తిళ్లు దూరం చేస్తూ ఆనందం, శారీరక సంపదనిచ్చే దివ్య ఔషధమన్నారు. యోగా టీచర్ వెంకటేశ్, యోగా ట్రైనర్ రమేశ్, మెడిటేషన్ సుధాకర్ విద్యార్థులతో ఆసనాలు వేయించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్.రావు, డీన్ అకాడమిక్ డాక్టర్ పీకే.వైశాలి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రణీత, టి.ప్రవీణ్, అధ్యాపకులు పాల్గొన్నారు. మండలంలోని మానసిక వికలాంగుల పాఠశాల, వాగేశ్వరి, శ్రీ చైతన్య కళాశాలలో, ఐరిస్ పాఠశాలలో యోగా డే నిర్వహించారు.

ఇల్లందకుంట: మండలకేంద్రంలోని రైతువేదిక లో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ప్రజలు యోగాసనాలు వేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం వాసుదేవరెడ్డి, మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి,సీనియర్ నాయకులు సురేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సాంబయ్య, భోగంపాడు సొసైటీ వైస్ చైర్మన్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో బీజేపీ నాయకులు యోగా దినోత్సవం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్ హాజరై మాట్లాడారు. మండలంలోని పోచంపల్లి మోడల్ స్కూల్లో విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. యోగా ప్రాముఖ్యతను కళాశాల ప్రిన్సిపాల్ అర్చన ప్రియదర్శిని వివరించారు.

చొప్పదండి: పట్టణంలోని పాఠశాలల్లో విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. యోగా ప్రాధాన్యతను టీచర్లు వివరించారు.

రామడుగు: మండలంలోని వన్నారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా, సంగీత దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్ఆర్ఆర్ రిటైర్డ్ ప్రిన్సిపల్ డా.బి.మధుసూదన్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఆరోగ్యానికి సంగీతం ఓ వరం అయితే యోగా మానసికోల్లాసం కలిగిస్తుందన్నారు. విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవడం వల్ల భవిష్యత్ ఆనందంగాఉంటుందన్నారు. పాఠశాల హెచ్‌ఎం జక్కుల లక్ష్మీనారాయణ, తెలుగు, హిందీ పండితులు బి.రవీందర్, ఉమాపతి, మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు. పాటల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం సంగీత దర్శకులు కేబీ శర్మను ఘనంగా సన్మానించారు.



హుజూరాబాద్‌రూరల్: కిట్స్ కళాశాలలో..



రామడుగు: సంగీత దర్శకుడు కేబీశర్మకు సన్మానం



చొప్పదండి: యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న సీఐ స్వామి, ఎస్సై చేరాలు

తిమ్మాపూర్: మండల కేంద్రంలోని శ్రీచైతన్య కాలేజీలో మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలపై తిమ్మాపూర్ సర్కిల్ సీఐ స్వామి, ఎల్‌ఎండీ ఎస్సై చేరాలు శుక్రవారం అవగాహన కల్పించారు. కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. లక్ష్యంపై దృష్టి సారించాలని, మత్తు పదార్థాలతో జీవితం నాశనం చేసుకోవద్దన్నారు. మత్తు పదార్థాలు వినియోగించినా, విక్రయించినా పట్టుపడితే కేసులు నమోదు చేస్తామన్నారు. ఫలితంగా భవిష్యత్ అంధకారమవుతుందని పేర్కొన్నారు.

చిడుతల రామాయణం

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో చిడుతల రామాయణ ప్రదర్శనలో భాగంగా శుక్రవారం పట్టాభిషేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ బొల్లం రమేశ్ హాజరయ్యారు. కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు, ఎంపీటీసీ యాళ్ల రాజేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గూడురి ప్రతాప్‌రెడ్డి, ఉప సర్పంచ్ బేతి రాజిరెడ్డి, యాళ్ల యతీశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజు తదితరులు ఉన్నారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు



చికిత్స పొందుతున్న రామస్వామిగౌడ్

తిమ్మాపూర్: మండలంలోని రేణికుంట గ్రామానికి చెందిన గీత కార్మికుడు గంగారపు రామస్వామి గౌడ్ శుక్రవారం తాటిచెట్టు పైనుంచి పడి గాయపడ్డాడు. రోజులాగే కల్లు గీసేందుకు ఉదయం ఇంటి నుంచి వెళ్లాడు. తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు మోకు జారడంతో కిందపడ్డాడు. ఈ ఘటనలో రామస్వామి తొంటి భాగం విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే అతడిని కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం నాయకుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ కోరారు.